సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
98490 98674
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

విద్యార్థులకు ధ్యాన శిక్షణ



ధ్యాన శిక్షణ ఇస్తున్న శివ గణేశ్వరరావు

పెదగంట్యాడ: పెదగంట్యాడ గాంధీనగర్‌లో బాలవికాస్ ఇండియా పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విదార్థులకు ధ్యాన శిక్షణ శిబిరం నిర్వహించారు. అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షుడు మీసాల శివ గణేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే, సాత్వికాహారం శరీరంలోని శక్తి స్థాయిలను సమతుల్యం చేస్తుందని, ఆరోగ్యాన్ని అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాసరావు, పద్మావతి, సేవా సమితి సభ్యులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షలు స్వాధీనం



నగదు తీసుకెళ్తున్న వ్యక్తిని విచారిస్తున్న రామనారాయణ

గాజువాక : గాజువాకలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ సభ్యులు ఒక వ్యక్తి నుంచి రూ.1.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కె.వి.రమణ అనే వ్యక్తి బొలేరో వాహనంలో గాజువాక నుంచి గంగవరం పోర్టు వై జంక్షన్ మీదుగా వెళ్తున్న సమయంలో వై జంక్షన్ వద్ద స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్ ఇన్‌చార్జి సీహెచ్.రామ నారాయణ తదితరులు నిర్వహిస్తున్న తనిఖీల్లో ఈ నగదు బయట పడింది. సంబంధిత వ్యక్తి ఈ నగదుకు సరైన ఆధారాలు చూపించకపోవడంతో ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు రామనారాయణ తెలిపారు.

రోజారాణిపై సస్పెన్షన్ ఎత్తివేత

విశాఖ సిటీ: గాజువాక అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు జి.రోజారాణిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

సికింద్రాబాద్-బ్రహ్మపూర్ మధ్య సమ్మర్ స్పెషల్స్

తాటిచెట్లపాలెం: వేసవి రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-బ్రహ్మపూర్-సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమ్మర్ స్పెషల్ రైళ్ల వివరాలిలా..

- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07035) రైలు ఈ నెల 11, 14 తేదీల్లో రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07036) రైలు ఈ నెల 12, 15 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07027) స్పెషల్ రైలు ఈ నెల 10వ తేదీ రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07028) రైలు ఈ నెల 11న సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
7997958388, 9912440606

సీఎం జగన్ స్ఫూర్తితో ప్రజారంజక మేనిఫెస్టో

- ఇప్పటికే అన్ని వర్గాల నుంచి ప్రశంసలు
- అధికారంలోకి రాగానే పూర్తి స్థాయిలో అమలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్
- 69వ వార్డులో విస్తృత ప్రచారం



అన్నా.. మా ఓటు మీకే : అమర్‌నాథ్‌ను కరచాలనం చేసి, మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మికులు

అక్కిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి స్ఫూర్తితో గాజువాక సమగ్రాభివృద్ధి కోసం ప్రజారంజకమైన మేనిఫెస్టోను రూపొందించామని రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఈ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలపై ఇప్పటికే అన్ని వర్గాల నంఉచి మన్ననలు పొందుతున్నామన్నారు. అధికారంలోకి రాగానే వాటిని అమలు చేసి, గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా రూపొందిస్తానని చెప్పారు. జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు (సన్ని) ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు, ముఖ్య నాయకులతో గ్రామంలో ప్రతీ వీధిలో ప్రచారం హోరెత్తించారు. పలు ప్రాంతాల్లో మహిళలు అమర్‌నాథ్‌కు హారతులిచ్చి ఆశీర్వదించారు. పలు సంఘాల నాయకులు అమర్‌నాథ్‌కు మద్దతు తెలుపుతూ ప్రచారంలో ముందుకు సాగారు. పలువురు భవన నిర్మాణ కార్మికులు అమర్‌నాథ్ వద్దకు వచ్చి ఆప్యాయంగా పలకరించి, కరచాలనం చేశారు. జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని, గాజువాక ఎమ్మెల్యేగా అమర్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంద్రెడ్డి రామునాయుడు, బోగాది అప్పారావు, ఆకుల ఉపమాక, గోకాడి వెంకటరమణ, గంద్రెడ్డి శంకర్, గోపిశెట్టి నూకరాజు, గోపిశెట్టి పరమేశు, ఈగలపాటి యువశ్రీ, కమరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.



నాతయ్యపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్



అమర్‌నాథ్‌కు హారతి ఇస్తున్న బాలిక

ఘనంగా ఐఎన్‌టీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



స్టీల్‌ప్లాంట్‌లో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు



భెల్‌లో ఇంటక్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఉక్కునగరం: ఐఎన్‌టీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని స్టీల్‌ప్లాంట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉక్కు స్మృత్యంజలి పార్కు వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు స్టీల్‌ప్లాంట్‌లో యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్ ఆవిర్భవించి, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ, గుల్జారీ వంటి పెద్దల చేతుల మీదుగా ఎదిగి నేడు 3.48 కోట్ల సభ్యులను కలిగి ఉందన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాల సాధనలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అవతారం, పి.వి.రమణమూర్తి, ఎస్.ఎ.నాయుడు, నాయక్, ప్రభాకర రెడ్డి, మింది దేముడు, గోపిశెట్టి వెంకటరావు, కొమ్ము ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భెల్‌లో..

అక్కిరెడ్డిపాలెం: ఇంటక్ ఆవిర్భావ దినోత్సవాన్ని భెల్(హెచ్‌పీవీపీ)లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ఈస్ట్ గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వారాడ ఆనందరావు, సీహెచ్.సీతంనాయుడు, జి.టి.పి.ప్రకాష్, చిట్టిబాబు, ఆనంద్‌కుమార్, మురళీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీబీఐని సందర్శించిన డీఎస్‌టీ బృందం

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంక్యూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్(ఐటీబీఐ) క్రేందాన్ని డీఎస్‌టీ నిపుణుల బృందం సభ్యులు డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్.యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాలలో పని చేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటీబీఐ సీఈవో రవి ఈశ్వరపు గతేడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. డీఎస్‌టీ ప్రతినిధులు ఏయూ ఐటీబీఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీబీఐ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, రీసెర్చ్ డెవలెప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఎ.కె.ఎం.పవార్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించం

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమల



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న విమల

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కును అమ్మడానికి గానీ, కొనడానికి గానీ ఎవరైనా ముందుకు వస్తే అమ్మేవాడిని, కొనేవాడిని కూడా బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షురాలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమల హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు జన చైతన్య యాత్ర చేస్తున్న, ఇండియా కూటమి నేతలతో కలిసి దీక్షాశిబిరాన్ని సందర్శించిన ఆమె కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆమె మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో అన్ని రంగాలను సర్వనాశనం చేశారన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం కోసం కార్మికులు, కర్షకులు, మేధావులు, కవులు, యువత పెద్ద ఎత్తున పోరుబాట పట్టాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని, కార్మికులు తలచుకుంటే ఎటువంటి పార్టీనైనా భూస్థాపితం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నేత కె. వీరాంజనేయులు, పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ, అయోధ్య రామ్, వరసాల శ్రీనివాసరావు, పరంధామయ్య, ఎస్.రామారావు, రామకృష్ణ, డి.శ్రీనివాస్, గుమ్మడి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తీరిన రహదారి వెతలు



గాంధీనగర్‌లో రాళ్లు తేలిన రోడ్డు



గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన రోడ్డు



నడుపూరులో కొత్తగా నిర్మించిన రోడ్డు

పెదగంట్యాడ: మండలంలోని రహదారులు మెరిసిపోతున్నాయి. కొత్తగా రోడ్లు నిర్మించడంతో వాహన చోదకులు, పాదచారులు సాఫీగా ప్రయాణం సాగిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అధ్వానంగా ఉన్న మార్గాలన్నీ ఇప్పుడు రాచబాటలయ్యాయి.

76వ వార్డు నడుపూరు, గాంధీనగర్‌లో రహదారులన్నీ దెబ్బ తినడంతో వర్షం పడితే చాలు నీరు నిల్వ ఉండిపోయేది. స్థానికుల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. నిధులు మంజూరయ్యేలా కృషి చేయడంతో కొత్త రోడ్లు వేశారు. గాంధీనగర్ వాటర్ ట్యాంక్ ఏరియాలోనూ కొత్తగా తారు రోడ్డు నిర్మించారు. గతంలో రాళ్లు తేలి ఉన్న ఈ రోడ్డులో రాకపోకలకు కష్టమయ్యేది. రోడ్లు ఛిద్రం కావడంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురయ్యేవి. వాహనచోదకులకు ఒళ్లు హూనమయ్యేది. ఎమ్మెల్యే కృషితో తారు రోడ్డు వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రచార పర్వం



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కణితి ఆర్.హెచ్ కాలనీలో మండల అధ్యక్షులు బొద్ద గోవింద్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, ఇతర నాయకులు - కూర్మన్నపాలెం



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా 68వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష, పార్టీ వార్డు ఇన్‌చార్జి లతీష్ తదితరులు - అక్కిరెడ్డిపాలెం



గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరుతూ 87వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కణితి యాదవ వీధిలో ప్రచారం చేస్తున్న నాయకులు - కూర్మన్నపాలెం



66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్.ఎం.డి.గౌస్ ఆధ్వర్యంలో కైలాసనగర్ సచివాలయ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి హిమగౌరికి హారతిస్తున్న మహిళలు - గాజువాక



73వ వార్డు పరిధి సింహగిరి కాలనీ, పైడిమాంబ కాలనీ, సనత్ నగర్, గొంతినవానిపాలెం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్న సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, నాయకులు రాంబాబు, రాజేంద్రప్రసాద్, లోకేష్ తదితరులు - గాజువాక



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరుతూ 75వ వార్డు శీకువానిపాలెం, బాలచెరువు, నాయీబ్రాహ్మణ వీధిలో ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి - పెదగంట్యాడ



88వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గంద్రెడ్డి కనకమహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న వార్డు సచివాలయ కన్వీనర్లు నమ్మి ప్రసాద్, మాడిశ రాజు తదితరులు - అగనంపూడి



79వ వార్డు శనివాడలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న నాయకులు తమ్మిన శ్రీహర్ష తదితరులు - అగనంపూడి



79వ వార్డు ప్రశాంతినగర్ వార్డు సచివాలయ పరిధిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు మామిడి శ్రీను, రాము తదితరులు - అగనంపూడి



స్టీల్‌ప్లాంట్ సెక్టార్-5లో 78వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి రావాడ శివ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు ఎన్.రమేష్‌కుమార్, అమ్మాజీ, ఆర్.అప్పారావు, అనుదీప్, బాలయోగి తదితరులు - ఉక్కునగరం



65వ వార్డు వైఎస్సార్‌సీపీ కమిటీ సభ్యులు నాగిశెట్టి శ్రీను, జుత్తు లక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు - పెదగంట్యాడ

ఐఐఎంలో ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ పూర్తి చేస్తుకున్న అధికారులతో ఐఐఎం విశాఖ అధికారులు

ఏయూ క్యాంపస్: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లో ఐదు రోజుల లీడర్ షిప్ డెవలెప్‌మెంట్ ప్రోగ్రాం శిక్షణ తరగతులు ముగిశాయి. 28 మంది మహానంది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ అధికారులు విజయవంతంగా తమ శిక్షణను శుక్రవారం పూర్తి చేశారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్(పర్సనల్) ఎస్.సి.పాండే మాట్లాడుతూ అన్ని దశల్లో నాయకత్వాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఇవి సంస్థలో సానుకూల మార్పులకు నాందిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ ఆచార్య బిషఖ ముజుందార్, ఆచార్య ఎం.వి.అనూరాధ, పాల్గొన్నారు.

రైల్వే పోలీసుల అదుపులో గంజాయి రవాణాదారుడు

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం గవర్నమెంట్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. విశాఖ గవర్నమెంట్ రైల్వే పోలీస్, వాల్తేర్ డివిజన్ రైల్వే భద్రతా దళం, ఉన్నతాధికారుల ఆదేశాలతో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనుంజయనాయుడు, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌ల ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావు, ఆర్పీఎఫ్ ఎస్ఐ అనంతరావు తమ సిబ్బందితో శుక్రవారం విశాఖ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజస్థాన్ రాష్ట్రం ఆళ్వార్ జిల్లాకు చెందిన సతీష్‌కుమార్ యాదవ్ గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అతడి వద్ద నుంచి రూ.20 వేల విలువైన 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచినట్లు జీఆర్పీ ఎస్ఐ తెలిపారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891-2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు.

వైఎస్సార్‌సీపీకి శిష్టకరణాల సంపూర్ణ మద్దతు

మధురవాడ: రానున్న ఎన్నికల్లో శిష్టకరణాలు అంతా వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర శిష్టకరణాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.అనూష పట్నాయక్, ఏపీ శిష్టకరణ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌కే మహంతి తెలిపారు. మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో ఆయనను, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఐటీ, ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విజన్ విశాఖ పేరుతో విశాఖపట్నం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో వైఎస్సార్‌సీపీ ముందుకు వెళ్తోందన్నారు. త్వరలోనే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలోనే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతామన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శిష్టకరణ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు, కాపు నాయకులు తోట రాజీవ్, శిష్టకరణ అసోసియేషన్ నాయకులు గోపాలరావు, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వైవీ సుబ్బారెడ్డిని సత్కరించి, మద్దతు తెలుపుతున్న శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్, నాయకులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గాజువాక
9912222749, 9705347420
Office mail : sakshiadvtvsp@gmail.com